క్లుప్తంగా

చెక్కు అందజేత



జనగామ : పట్టణంలోని 18వ వార్డుకు చెందిన ఉప్పుగళ్ల విజయకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.38వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు సందీప్, నాయకులు లెనిన్, సతీష్ తదితరులు అందించారు.

దేశానికి సేవకుడు ప్రధాని



జనగామ: దేశ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు సేవకుడిగా పని చేస్తున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాటి బీరప్ప అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పీఎం జన్మదినం పురస్కరించుకుని సేవా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో బీరప్ప ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని సేవలు విశ్వవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయన్నారు.

గణపతి ఉత్సవాలకు విరాళం

లింగాలఘణపురం: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రోత్సవాలకు నెల్లుట్లకు చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిట్ల ఉపేందర్‌రెడ్డి శుక్రవారం రూ.10వేల విరాళం అందజేశారు. యాదగిరి, వెంకటేశ్, యాకన్న, కౌశిక్, రంజిత్ రెడ్డి, సంపత్, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు..

నర్మెట : మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న జ్యోతిరావుపూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు పలువురు దాతలు శుక్రవారం ఆర్థిక సాయాన్ని అందించారు. సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి రూ.21 వేలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్ రూ.21116 లను అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బచ్చన్నపేట : పల్లెల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని స్వచ్ఛతా హీ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఉత్తమ ఇంటిని గుర్తించి ఆ ఇంటి మహిళకు సన్మానం చేశారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బహూకరణ

రఘునాథపల్లి: లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి పూర్వ అధ్యక్షుడు కూర్మెళ్ల పెద్ద ఉపేందర్ తన మనుమరాళ్లు కూర్మెల్లి వర్షిణి, ఆశ్మితల పుట్టిన రోజు పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాగునీటి శుద్ధీకరణ యంత్రం బహూకరించి ఔదార్యం చాటారు. లయన్స్ ప్రతినిధులతో కలిసి ఆసుపత్రిలో అమర్చి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో క్లబ్ అధ్యక్షుడు పండి శంకర్‌రెడ్డి మాటాడుతూ పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది, రోగులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి కమలహాసన్, లయన్స్ ప్రతినిధులు శంకర్‌లింగం, లక్ష్మణ్, వేదకుమార్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టకు చెందిన జీడి స్వప్న రమేష్‌ను డ్రైడే.. ఫ్రైడే, స్వచ్ఛతా హీ సేవలో భాగంగా శుక్రవారం సర్పంచ్ బొట్టు మానస, పంచాయతీ కార్యదర్శి బాపునాయక్ సన్మానించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ తాను నిత్యం ఇంటి పరిసర ప్రాంతంలో డ్రైడే నిర్వహిస్తుండడంతో పాటు చుట్టుపక్కల వారికి నీరు నిలువ ఉండడం ద్వారా కలిగే అనర్థాలను తెలియజేయడం జరిగిందన్నారు. ఇలా ప్రతీ ఒక్కరూ పాటు పడితే రోగాలకు దూరంగా ఉంటామన్నారు. సమావేశంలో కారోబార్ వెంకట్రాజం, జీడి ఆనందం, ఆశ లక్ష్మి, యాకరాజు పాల్గొన్నారు.

పరామర్శ

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్‌కు చెందిన సుద్దాల యాదమ్మ గుండెపోటుతో మరణించిన విషయం విదితమే. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నేత, మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ షబ్బీర్, సిండిల్ విండో డైరెక్టర్ కర్ణాకర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పోకల శ్రీనివాస్, గ్యార నాగరాజు ఉన్నారు.

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టకు చెందిన బాల్నె లింగమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేలను పంపగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు బాధితురాలి కుమారుడు రాములుకు అందజేశారు. రత్నాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్‌శ్రీనివాస్, చేరాలు, యాదగిరి, సంపత్‌రాజు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ లేదా అంటూ మండిపాటు

- నాకే దిక్కులేదంటూ ఎంపీపీ ఆవేదన
- సభలో గోడు వెళ్లబోసుకున్న సభ్యులు
- లబ్ధిదారుల ఎంపికపై సర్పంచ్‌ల ఆగ్రహం



సభలో ప్రొటోకాల్‌పై ఆవేదన వ్యక్తం చేస్తున్న ఎంపీపీ జయశ్రీ

లింగాలఘణపురం: ఎంపీటీసీలుగా పదవీ కాలం పూర్తి కావస్తున్నా తమకు గ్రామాల్లో కనీస ప్రొటోకాల్ లేకుండానే పోతుందని మండలంలోని ఎంపీటీసీలు మండలసభలో మండిపడగా నాకే దిక్కులేదంటూ జిల్లా అధికారుల తీరుపై ఎంపీపీ చిట్ల జయశ్రీ ఆవేదన వ్యక్తం చేసింది. శుక్రవారం ఎంపీపీ జయశ్రీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిరిపురం ఎంపీటీసీ బర్ల మాధవి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో ఉత్తమ పంచాయతీగా ఎంపికై అవార్డు తీసుకొనే సమయంలో కనీసం సమాచారం కూడా ఇవ్వరా అంటూ సభలో మనోవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ కలుగజేసుకొని సంవృద్ధి నీటి నిలువలో నెల్లుట్లకు జాతీయ స్థాయి అవార్డు వస్తే కనీసం తమకు ఆహ్వానం కూడా లేదన్నారు. గ్రామానికి జిల్లా స్థాయి అధికారులు వస్తే సమాచారం కూడా ఇవ్వడంలేదని, డీఆర్‌డీఓ, జిల్లా పంచాయతీ అధికారుల తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. తమ పదవీ కాలం ఎలాగూ ముగుస్తుందని వచ్చే వారికైనా ప్రొటోకాల్ ఉండాలని కోరారు. ఈజీఎస్ సిబ్బంది లేరంటే జిల్లా కేంద్రానికి డిప్యూటేషన్ వేసుకొని లింగాలఘణపురం మండలంలో పనులు జరుగకుండా అధికారులు వివక్ష చూపుతున్నారని ఎంపీపీ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ బంధు లబ్ధిదారుల ఎంపికలో సర్పంచ్‌లకు సమాచారం లేదని, అనర్హులను ఎంపిక చేస్తున్నారని సర్పంచ్‌లు శ్రీధర్, విజయ్‌మనోహర్, కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికలోనైనా ఇలా జరుగకుండా చూడాలని ఎంపీపీకి వినతి పత్రం అందజేశారు. పల్లెప్రగతి బిల్లులు రావడంలేదని మంథోనిగూడెం సర్పంచ్ సత్యనారాయణ తీవ్రంగా విరుచుకుపడ్డారు. సమావేశంలో తహసీల్దార్ వినయలత, ఎంపీడీఓ సురేందర్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

తరిగొప్పుల: స్థానిక రైతు వేదిక ఆవరణలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు సభ్యులు పలు సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. గ్రామాల్లో మిషన్ భగీరథ మంచినీరు సక్రమంగా సరఫరా జరగడం లేదని పలువురు సర్పంచ్‌లు సంబంధితశాఖ అధికారులను సభలో నిలదీశారు. జీపీ విద్యుత్ బిల్లులు నెలకు రూ.40 వేలకుపైగా వస్తున్నాయని అధికారులను ప్రశ్నించారు. అనంతరం ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన జయరావు ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా ఆయన కుటుంబసభ్యులకు సర్పంచ్‌లందరూ కలిసి రూ.75 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు సంక్షేమమే ధ్యేయం



కొడకండ్ల : అక్షరాభ్యాసం చేయిస్తున్న వీరసోములు

కొడకండ్ల : మాతాశిశు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని వైస్ ఎంపీపీ మిట్టపెల్లి వీరసోములు అన్నారు. శుక్రవారం ఏడునూతులలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి పోషణ మాసోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తారని అన్నారు. అనంతరం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ విజయలక్ష్మి, డాక్టర్ పేరం విజయవర్షిణి, సూపర్‌వైజర్ సరళ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్లు సోమయ్య, లక్ష్మీనారాయణ, మురళీకృష్ణ, ప్రకాష్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

జఫర్‌గఢ్ : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.అనిత పేర్కొన్నారు. జాతీయ పోషక వారోత్సవాల్లో భాగంగా మండలంలోని తమ్మడపల్లి(ఐ), కోనాయిచలం గ్రామాల్లో పోషణమాసం వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సూపర్‌వైజర్ అనిత మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు, పిల్లలు తప్పనిసరిగా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్‌టీచర్లు స్వ రూప, ఎల్లబేత్, రజిత, ఉపేంద్ర, పాల్గొన్నారు.

సర్పంచ్, ఎంపీటీసీకి సన్మానం

లింగాలఘణపురం: స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైన సిరిపురం సర్పంచ్ మర్రి లక్ష్మి, ఎంపీటీసీ బర్ల మాధవికి శుక్రవారం ఎంపీపీ జయశ్రీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో సన్మానించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి శంకర్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ మల్లికార్జున్, సర్పంచ్‌లు శ్రీ ధర్, శ్వేత, దేవేంద్ర, ఎంపీటీసీలు భిక్షపతి, రాజిరెడ్డి, మంగమ్మ, సోమలక్ష్మి, రజిత పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరిచిప్పల వేలం ఆదాయం రూ.4.51 లక్షలు



వేలం పాటలు నిర్వహిస్తున్న అధికారులు

పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో 2023–24సంవత్సరం కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు బహిరంగ వేలం ద్వారా రూ.4.51 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. శుక్రవారం ఆలయంలోని కల్యాణ మండపంలో తలనీలాలు పోగు చేసుకొనే హక్కు, కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్కు (అభిషేకం, వాహన పూజ సామగ్రి మినహాయించి) బహింరంగ వేలం పాట నిర్వహించారు. పాలకుర్తికి చెందిన ఆకుల నాగరాజు రూ.4.51 లక్షలు హెచ్చు పాట పాడి కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు దక్కించుకున్నారు. గత ఏడాది రూ.2,03,000 ఆదాయం రాగా ఈ ఏడాది అదనంగా రూ.2,48,000 ఆలయానికి ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. కొబ్బరికాయలు, పూజా ద్రవ్యములు అమ్మకునే హక్కుకు నిర్వహించిన బహిరంగ వేలం పాటలో సరైన పాట రాకపోవడంతో, తలనీలాలు పోగు చేసుకొనే హక్కును ఎవరూ కూడా టెండర్ షెడ్యూల్ కొనుగోలు చేయకపోవడంతో వాయిదా వేసినట్లు ఈఓ తెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ దేవాదాయశాఖ సహాయ కమిషనర్ మహేంద్రకుమార్, సర్పంచ్ వీరమానేని యాకాంతారావు, ధర్మకర్తలు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

విధి నిర్వహణలో గుండెపోటు

ఎంసీహెచ్ సెక్యూరిటీ గార్డు మృతి



వెంకటేశ్వర్లు (ఫైల్)

జనగామ: జనగామ చంపక్ హిల్స్ మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్)లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న బచ్చన్నపేటకు చెందిన బొమ్మెన వెంకటేశ్వర్లు గౌడ్(45) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో అర్ధరాత్రి 2.30 గంటలకు వెంకటేశ్వర్లుకు ఛాతినొప్పి రావడంతో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందించే క్రమంలోనే తుదిశ్వాస విడిచారు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా మరణ వార్త తెలుసుకుని శోకసంద్రంలో మునిగిపోయారు. నాలుగేళ్లుగా సంవత్సరాలుగా ఎంసీహెచ్‌లో పని చేస్తూ, అందరిలో ఒక్కడిగా మంచి పేరు తెచ్చుకున్నాడు. వెంకటేశ్వర్లు ఇక లేరనే ఆవేదనలో సహచర ఉద్యోగులు కన్నీరు మున్నీరుగా విలపించారు. బచ్చన్నపేట ఎంపీటీసీ నల్లగోని బాలకిషన్ గౌడ్, కూర్మెళ్ల వెంకట్‌రెడ్డి, మహాత్మాచారి, పలువురు నాయకులు, స్నేహితులు ఆస్పత్రికి వచ్చి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఎంసీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ సుగుణాకర్‌రాజు, ఆర్ఎంఓ డాక్టర శంకర్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు ఎండీ ఖాజాషరీఫ్, ఎంసీహెచ్ స్టాఫ్, సహచర సిబ్బంది భౌతిక ఖాయంపై పుష్పగుచ్ఛం వేసి, నివాళులర్పించారు. మృతుని భార్య తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి చేయగా, బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేలా చూడడంతో పాటు ప్రభుత్వం నుంచి భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

చికిత్స పొందుతున్న వివాహిత...

జఫర్‌గఢ్ : మండలంలోని హిమ్మత్‌నగర్‌కు చెందిన అనుముల శ్రీదేవి (34) వివాహిత పురుగుల మందు తాగి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు ఏఎస్సై వెంకటనారాయణ తెలిపారు. ఆయన కథనం ప్రకారం జఫర్‌గఢ్‌కు చెందిన శ్రీదేవి హిమ్మత్‌నగర్‌కు చెందిన అనుముల మహేష్‌తో కొన్నేళ్ల క్రితం ప్రేమ వివాహం జరిగింది. వీరి జీవితం మొదట్లో సాఫీగా సాగినప్పటికీ తర్వాత భార్యభర్తల మధ్య తగాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన శ్రీదేవి కుటుంబ సభ్యులందరు నిద్రిస్తున్న సమయంలో బుధవారం అర్ధరాత్రి పురుగుల మందు తాగింది. గమనించిన భర్త చికిత్స నిమిత్తం వెంటనే వర్ధన్నపేట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతురాలి తండ్రి రాపర్తి ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తేవాలి



ఉపాధ్యాయులను సన్మానించిన అధికారులు

దేవరుప్పుల : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి పూర్వవైభవం తేవాలని ఎంపీడీఓ టి.సురేష్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని కామారెడ్డిగూడెం హైస్కూల్‌లో గురుపూజోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో దశలవారీగా మౌలిక వసతుల మెరుగువుతున్న క్రమంలో నిర్దేశిత విద్యార్థులు చేరేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు శాంతి కుమారి, జి.కళావతి, పి.సత్యం, ఆర్.ఉపేందర్ రెడ్డి, ఎం చంద్రకళ, బి.శంకర్, పి.సోమేశ్వరచారి, ఎం.నేత, సిహెచ్ జ్యోతి, ఎమ్ రాజు, సిహెచ్ శ్రీకాంత్, జి సుహాసిని ఉన్నారు. బదిలీపై వెళ్లిన మండల విద్యాశాఖ నోడల్ అధికారి ఉపేందర్‌ను కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు రవీందర్ రెడ్డి,శ్రీలత, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'ఎర్రబెల్లి' తండాబాటను విజయవంతం చేయాలి



దేవునిగుట్టతండాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల : బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన ప్రాంతాలకు చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు తలపెట్టిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తండాబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల సమన్వయకర్తలు బస్వ మల్లేశం, పల్లా సుందర్‌రామిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రామ్‌సింగ్ పిలుపునిచ్చారు. శుక్రవారం దేవునిగుట్టతండాలో తండబాట సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, సర్పంచ్ బాలునాయక్, ఎంపీటీసీ యాకునాయక్, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి హన్మంతు, మండల యూత్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ నవీన్‌నాయక్, గణేష్ నాయక్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



జనగామ: మట్టిగణపతికి పూజలు చేస్తున్న దృశ్యం



నర్మెట : కుంకుమార్చన పూజలు చేస్తున్న మహిళలు



రఘునాథపల్లి : విజన్‌యూత్ ఆధ్వర్యంలో...

భక్తి శ్రద్ధలతో గణనాథుడికి పూజలు

జిల్లా కేంద్రంతో పాటు డివిజన్‌లోని స్టేషన్ ఘన్‌పూర్, ఆయా మండలాల్లోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు గణనాథుడికి భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. పలు వినాయక మండపాల్లో అన్నదానాలు, కుంకుమపూజ కార్యక్రమాలను చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: పూజలు చేస్తున్న దశమంతరెడ్డి



జఫర్‌గఢ్ : ముదిరాజ్ కాలనీలో కుంకుమ పూజలు



జనగామ రూరల్: గణేష్ నవరాత్రోత్సవాల్లో పాల్గొన్న నాయకులు



పాలకురి టౌన్/దేవరుప్పలలో అన్నదానం..



స్టేషన్‌ఘన్‌పూర్‌లో ...



బచ్చన్నపేట : కుంకుమార్చన పూజలు చేస్తున్న మహిళలు



కాసుల శ్రీనివాస్, శ్రీనగర్ కాలనీ, జనగామ



బచ్చన్నపేట : రైతన్న యూత్ ఆధ్వర్యంలో..

సంక్షిప్త సమాచారం

పాలకుర్తిలో బీఎస్పీ జెండా ఎగురేస్తాం

కొడకండ్ల : 70 ఏళ్లుగా దొరల పాలనలో ఉన్న పోరాటాల పురిటిగడ్డ అయిన పాలకుర్తి నియోజకవర్గాన్ని దొరల పాలన నుంచి విముక్తి కల్పించి రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ జెండా ఎగురేస్తామని బీఎస్పీ జనగామ జిల్లా ఇన్‌చార్జ్ నీర్మాల రత్నం అన్నారు. శుక్రవారం సింగరం రవీందర్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బైక్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ బలోపేతం చెందుతుందన్నారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమను విస్మరిస్తే అనేక అనర్థాలు

దేవరుప్పుల : పాడి పరిశ్రమను విస్మరిస్తే ప్రజలు అనేక అనర్థాలు చూడాల్సి వస్తుందని గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ సూచించారు. శుక్రవారం సీతారాంపురంలో శ్రీ భద్రకాళి గోశాల ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా లేగదూడలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగంతో పాటు రైతులు పశుసంపదను పరిక్షించుకుంటే బహుళ ప్రయోజనాలను పొందుతారన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాకుబ్‌పాషా, కొండయ్య, శ్రీ భద్రకాళి గోశాల మండల ప్రతినిధి రవి పాల్గొన్నారు.

కరెన్సీపై అంబేడ్కర్ ఫొటోముద్రించాలి

జనగామ రూరల్: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఫొటోను ఇండియా కరెన్సీపై ముద్రించాలని ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరుపోతుల పరశురామ్ శుక్రవారం ఢిల్లీలో కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జాతీయ కో ఆర్డినేటర్ కొప్పుల రాజుకు వినతిప్రతం అందజేశారు. ప్రజా చైతన్య యాత్ర, జ్ఞాన యాత్ర పేరుతో 12 సార్లు ధర్నా నిర్వహించి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, కేంద్ర మంత్రులకు ముఖ్యమంత్రులకు గవర్నర్‌లకు వినతిపత్రం ఇచ్చామన్నారు.

అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు

బచ్చన్నపేట : నేటి పరిస్థితుల అనుగుణంగా అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని మన్‌సాన్‌పల్లి సర్పంచ్ పంజాల తారశ్రీధర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మెడిసిటీ హైదరాబాద్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పలు రకాల పరీక్షలను నిర్వహించి అవసరమున్న వారికి ఉచిత మందులను అందించారు.

రేషన్ డీలర్ మృతి

బచ్చన్నపేట : మండలంలోని కేసిరెడ్డిపల్లి రేషన్‌డీలర్ ఎడబోయిన రాజిరెడ్డి(70) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన గ్రామ తొలి రేషన్‌డీలర్‌గా గత 40 సంవత్సరాలుగా సేవలు అందించారు. బాధితుడి కుటుంబ సభ్యులను పలువురు నాయకులు, గ్రామస్తులు పరామర్శించారు. మృతునికి భార్య అనసూర్య, కుమారుడు అజయ్‌రెడ్డి, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పరామర్శించిన వారిలో నాయకులు ఇమ్మడి జితేందర్‌రెడ్డి, కాపర్తి హరిప్రసాద్, మధు పలువురు ఉన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి రుణమాఫీ వర్తిస్తుంది

చిల్పూరు: అర్హులైన ప్రతీ ఒక్క రైతుకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వర్తిస్తుందని ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ సురేష్‌బాబు, ఏఓ చంద్రన్‌కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బ్యాంకు పరిధిలోని కొండాపూర్, శ్రీపతిపల్లి, లింగంపల్లి, మల్కాపూర్, వెంకటాద్రిపేట చిల్పూరు గ్రామాల్లో శుక్రవారం రైతులతో బ్యాంకు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. 2018లో రుణాలు తీసుకున్న రైతులు తిరిగి రెన్యూవల్ చేసుకోకపోవడం, కొత్త అకౌంట్‌లు లేకపోవడంతో నిలిచి పోయాయే తప్ప వెనక్కి పోలేదన్నారు.

చండిక అమ్మవారికి పంచామృత అభిషేకం

పాలకుర్తి టౌన్: స్వయంభు శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీచండికాదేవికి శ్రీసూక్త విధానేన పంచామృతా అభిషేకం, పట్టువస్త్రాలు, సుగంధద్రవ్యాలతో విశేష అలంకరణ, శ్రీలలితా సహస్రనామ పారాయణం నీరాజ మంత్రపుష్పాలతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

చిల్పూరు: చిల్పూరు గుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారిని అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు వేదమంత్రాల మధ్య పంచామృత చందన కుంకుమారది హరిద్ర చూర్ణములతో అభిషేకం చేసి వివిధ పుష్పాలు, తులసి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఈఓ లక్ష్మిప్రసన్న, సిబ్బంది, అజయ్, రాములు పాల్గొన్నారు.

గుండ్లగడ్డలో వినాయక మండపం వద్ద ఉద్రిక్తత





ఘటనా స్థలంలో విచారిస్తున్న పోలీసులు, చేతికి తగిలిన గాయం చూపుతున్న మహిళ

జనగామ రూరల్: జనగామ పట్టణం గుండ్లగడ్డ ఏరియాలోని వినాయక మండపం వద్ద శుక్రవారం రాత్రి ఉద్రిక్తత నెలకొంది. ఓ వర్గం యువకులు బైక్‌పై వచ్చి బాలికను ఢీకొట్టడంతోపాటు అసభ్యకరంగా ప్రవర్తించారు. అడ్డువచ్చిన మరో మహిళపై చేయి చేసుకుని మెడలో ఉన్న మంగళసూత్రాన్ని తెంపారు. ఆ మహిళ చేతికి స్వల్ప గాయమైంది. ఇదేమటని అడిగిన బాలిక తండ్రితో ఘర్షణకు దిగారు. స్థానికులు 100కు డయల్ చేయడంతో పోలీసులు చేరుకుని పారిపోతున్న యువకుల్లో ఒకరిని పట్టుకోగా, మరొకతను పరారయ్యాడు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.